# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
15-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 363

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# తెలంగాణలో పోలీస్ మెగా నోటిఫికేషన్!

## ఎస్సై ల నుంచి కానిస్టేబుల్స్ దాకా అన్ని విభాగాల్లో

## 17,992 పోస్టుల భర్తీకి సన్నాహాలు

- ప్రభుత్వానికి వెళ్ళిన ప్రతిపాదనలు
- వచ్చిన అనుమతి వచ్చిన వెంటనే నోటిఫికేషన్లు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. భారీ నోటిఫికేషన్ ప్రకటనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడింది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. పోలీస్ యూనిఫామ్ వేసుకోవాలన్న లక్ష్యం ఉన్న యువతకు ఇది మంచి అవకాశం. అతి త్వరలో మెగా నోటిఫికేషన్ లభించే అవకాశం ఉంది. పోలీస్ శాఖలో ఏటా ఖాళీ అవుతున్న పోస్టుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అందుకే ఈసారి భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2లో



# వైసిపికి ఇఫ్తార్ విందు షాక్!

- గుంటూరులో చివరి నిమిషంలో కార్యక్రమం వాయిదా
- నేతల మధ్య విభేదాలు కారణం
- పార్టీ పరువు గంగ పాలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అన్ని ఇబ్బందులే. ఇప్పటికే ఆ పార్టీ కష్టకాలంలో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో నేతల మధ్య ఐక్యత ఉండాల్సింది పోయి విభేదాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా గుంటూరు వైసీపీలో కోల్డ్ వార్ నడుస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల గుంటూరులో జగన్మోహన్ రెడ్డి ఓ భారీ కార్యక్రమానికి ప్లాన్ చేశారు. కానీ ముందు రోజు రాత్రి ఆ కార్యక్రమం వాయిదా పడింది. రెండు రోజుల తర్వాత ఆ కార్యక్రమం విజయవాడలో చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య విభేదాలతోనే ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ కష్ట కాలంలో ఉంటే ఈ విభేదాల పర్వం ఆ పార్టీలో కలవరానికి కారణం అవుతోంది. కొంతమంది నేతల తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**క్రైమ్ మిర్రర్, గుంటూరు**

గుంటూరులో తారాస్థాయి విభేదాలు..మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. ఒకవైపు పార్టీని బలోపేతం చేస్తూనే ఇంకోవైపు నియోజకవర్గాల్లో కీలక మార్పులు దిశగా అడుగులు వేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇటువంటి సమయంలో అధినేతకు అండగా.. పార్టీకి మద్దతుగా నిలవాల్సిన నేతలు అడ్డగోలుగా చీలుతున్నారు. విభేదాలతో పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఒకలా ఉంటే గుంటూరు వైసీపీలో మాత్రం నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయనే టాక్ వినిపిస్తోంది.

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి
- తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి
- ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి
- మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన
- గుండెపోటుతో ప్రభుత్వ టీచర్ మృతి

దుఃఖం దిగమింగుకుని కొడుకు పరీక్షకు హాజరు



2లో

# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్!

## త్వరలో ఆకర్ష్ 2.0 చేపట్టనున్న కాంగ్రెస్?

- బీఆర్ఎస్ నుంచి మరింత మంది ఎమ్మెల్యేలను
- చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు
- గతంలో చేరిన 10 మందిపై అనర్హత వేటు పడకుండా
- కాపాడగలిగామని చెప్పి ఒప్పించే ప్రయత్నం
- బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయడమే లక్ష్యం?



తెలంగాణ రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఆపరేషన్ 2.0 పేరుతో మరింత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. గతంలో పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడకుండా కాపాడిన నేపథ్యంలో.. మిగిలిన వారికి కూడా ఇదే భరోసా ఇచ్చి పార్టీలో చేర్చుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ గూటికి తెచ్చేలా ప్లాన్ చేశారు. బీఆర్ఎస్ తరఫున మొత్తం 36 మంది ఎమ్మెల్యేల్లో 10 మందిని అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే కాంగ్రెస్ లో చేర్చుకున్నారు.

2లో

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

- గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**గౌహతి, క్రైమ్ మిర్రర్:** మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు



2లో

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ



**కరీంనగర్, క్రైమ్ మిర్రర్:** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు.

# ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

- పెళ్లికి నిరాకరించిన యువతికి ఎయిడ్స్ ఇంజెక్షన్
- ఫిర్యాదుతో రంగంలోకి దిగి అరెస్ట్ చేసిన పోలీసులు

2లో

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు


- కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
- సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

- హర్మూజ్ దాటి భారత్ వైపు రాక
- ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం
- వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, క్రైమ్ మిర్రర్:** భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి

4లో



# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్!

(మొదటి పేజీ తరువాయి)

అదే క్రమంలో మరో 10 మందిని కూడా ఆ పార్టీ నుంచి తీసుకువచ్చి బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని రేవంత్ రెడ్డి వ్యూహరచన చేశారు. అయితే రేవంత్ రెడ్డి వ్యూహాలను పసిగట్టిన బీఆర్ఎస్.. అందుకు దీటుగా పనిచేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. ఇందులో ప్రధానమైనది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు వేయడం, వాటిపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల విషయంలో పట్టుదలగా ఉండటం వల్ల అప్పట్లో కాంగ్రెస్ వ్యూహాలు పారలేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ మేరకే అప్పట్లో 10 మంది ఎమ్మెల్యేల జంపింగ్ తోనే ఆపరేషన్ ఆకర్ష్ ముగిసింది. అయితే ఈ 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం వెలువడటం, వారందరికీ క్లీన్ చిట్ ఇవ్వడంతో త్వరలో మరిన్ని జంపింగ్ లను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటిదాకా బీఆర్ఎస్ చేస్తున్న న్యాయపోరాటం వల్ల అనర్హత వేటు పడుతుందన్న భయంతో ఇతర ఎమ్మెల్యేలు గోడ




దూకేందుకు సాహసించలేదని అంటున్నారు. ఇప్పుడు ఆ భయం లేకపోవడంతో అధికార పార్టీతో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

**మునిసిపల్ ఎన్నికలతో బలేపేతం..**

మున్సిపల్ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనంగా ఉందనే ప్రచారం జరిగింది. కానీ, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ రికార్డు విజయాలు నమోదు చేయడంతో ప్రభుత్వం వైపు కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా తీసివేయాలన్న తన పాత లక్ష్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తెరపైకి తీసుకువస్తున్నారని అంటున్నారు. పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేసిన నేపథ్యంలో మరికొందరు విపక్ష ఎమ్మెల్యేలతో సంప్రదింపులు మొదలు పెట్టాలని సీఎం భావిస్తున్నారని, ఈ బాధ్యతలను కాంగ్రెస్ పార్టీలో కొందరు ముఖ్యనేతలకు అప్పగించారని పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. పది మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్, వారు పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని స్పీకర్ భావించడంతో అనర్హత పిటిషన్లు చెల్లలేదంటున్నారు. ఇదే కారణం చూపి భవిష్యత్తులో పార్టీ మారినా తాము కాపాడతామని హామీతో కాంగ్రెస్ నాయకులు ఆపరేషన్ 2.0 స్టార్ట్ చేశారని అంటున్నారు. ఇందులో ఫస్ట్ వికెట్ ఏ ఎమ్మెల్యే అవుతారు? బీఆర్ఎస్ ఎలా రియాక్ట్ అవుతుంది? తన ఎమ్మెల్యేలను ఎలా కాపాడుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# వైసిపికి ఇఫ్తార్ విందు షాక్!

ముఖ్యంగా గుంటూరు నగర వైసీపీలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పరిస్థితి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అసలే మాజీమంత్రి అంబటి రాంబాబు అరెస్టుతో పరిస్థితి మారింది గుంటూరు నగరంలో. ఇటువంటి తరుణంలో గుణపాఠాలు నేర్చుకోవాల్సింది పోయి నేతలు అంతర్గత కలహాలతో ముందుకు సాగుతుండడం విమర్శలకు తావిస్తోంది.

**ఓ మహిళా నేత ఆరాటం**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఇఫ్తార్ విందు గుంటూరులో ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఎందుకంటే అక్కడ ముస్లిం ప్రాబల్యం ఎక్కువ. ఆ పార్టీ నుంచి బలమైన ముస్లిం నేతలు కూడా అక్కడ ఉన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు వైసీపీలో మైనారిటీ నేతలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి హాజరవుతారు అంటూ ప్రకటించారు. కానీ ఉన్నఫలంగా ఆ కార్యక్రమం వాయిదా పడింది. అప్పటివరకు గుంటూరుకు జగన్ వస్తున్నారంటూ వైసీపీ సోషల్ మీడియా తెగ ప్రచారం చేసింది. గుంటూరు నగరవ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు కూడా వెలిసాయి. కానీ ఉన్నఫలంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించారు. ఇఫ్తార్ విందు ప్రకటనను మరోసారి చేస్తామని చెప్పుకొచ్చారు. దీంతో ఇది చర్చకు దారితీసింది. గుంటూరులో నేతల మధ్య విభేదాలతోనే ఇఫ్తార్ విందును వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

**చివరి నిమిషంలో వాయిదా..**

గుంటూరులో ఇఫ్తార్ విందు ఏర్పాటు వెనుక ఓ కీలక నేత ఉన్నారు. కానీ ఆయనను సైడ్ చేసి కార్యక్రమాన్ని తానే నిర్వహిస్తున్నట్లు ఓ మహిళ నేత ప్రకటించుకోవడంతో విభేదాలు తలెత్తాయి. ఇఫ్తార్ విందు నేపథ్యంలో వడ్డించే బిర్యానీ కాంట్రాక్టు దక్కించుకున్న వ్యక్తికి.. దానికి ప్రతిఫలంగా సిటీలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆ మహిళా నేత ఆదేశించినట్లు ప్రచారం నడుస్తోంది. దీంతో కార్యక్రమం నిర్వహిస్తున్న కీలక నేతకు కోపం తెప్పించింది. వెంటనే ఆయన అధినేత జగన్మోహన్ రెడ్డి వద్ద పెద్ద పంచాయతీ పెట్టారట. అయితే దీనిపై పార్టీలో విభేదాలు ఎందుకు అన్నట్టు హై కమాండ్ భావించిందట.. అందుకే చివరి గా వాయిదా వేసింది అంట.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరం గ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళు ,, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో పోలీస్ మెగా నోటిఫికేషన్!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఖాళీ అయిన పోస్టుల వివరాలను తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం.

**భారీగా ఖాళీలు..**

పోలీస్ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా 95361 పోస్టులు ఉండాలి. కానీ ప్రస్తుతం 77,369 మంది మాత్రమే పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. దాదాపు 17,992 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు మిగతా జిల్లాల్లో శాంతిభద్రతలు అదుపులో ఉండాలంటే వెంటనే ఈ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి రాష్ట్ర పోలీస్ శాఖ అందుకే త్వరితగతిన ప్రతిపాదనలు పంపించింది.. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. పోలీస్ ఎంపిక ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుంది కాబట్టి.. ముందస్తుగానే అనుమతులు కోరుతూ ప్రతిపాదనలు పంపారు.

**సర్వీస్ రూల్స్ మార్పు..**

పోలీస్ శాఖలో పదోన్నతులకు సంబంధించి నెలకొన్న వివాదాలు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు జోన్ల వారీగా ఎస్సై పోస్టులను ఇకపై రాష్ట్రస్థాయి పోస్టులుగా మార్చనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సర్వీస్ రూల్స్ లో మార్పులు చేస్తూ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అక్కడ ఆమోదం పొందితే ఎస్ఐల బదిలీ, పదోన్నతులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల పదోన్నతుల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత భారీ ఎత్తున నియామకాలు జరుగుతున్న నేపథ్యంలో.. అభ్యర్థులు ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సివిల్, ఏఆర్ విభాగాలతో పాటు ఇతర స్పెషల్ బెటాలియన్లలో కూడా పోస్టులు ఉన్నాయి. ఇది నిజంగా నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. పోలీస్ శాఖలో పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు మరింత పటిష్టం చేయడానికి ఖాళీల భర్తీ అత్యంత అవసరం అని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందే తరువాయి వరుస నోటిఫికేషన్లు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు.

# అమెరికాలో వీసా మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు.

# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది.

# ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

మేడ్చల్ మల్కాజ్‌గిరి,మార్చి14(ఆర్ఎన్ఎ): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ప్రాంతంలో సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. తనను పెళ్లి చేసుకోవడం లేదనే కోపంతో ఓ యువకుడు, యువతికి ప్రాణాంతకమైన ఎయిడ్స్ సోకిన రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించాడు. సినిమా తరహాలో జరిగిన ఈ పైశాచిక ఘటన ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మనోహర్, బాధితురాలిని కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. మనోహర్‌కు ఎయిడ్స్ పాజిటివ్ ఉందని తెలియడంతో ఆ యువతి అతడితో పెళ్లికి నిరాకరించింది. తన ప్రాణాలను పణంగాపెట్టి పెళ్లి చేసుకోలేనని స్పష్టం చేసింది. తన వ్యాధి గురించి తెలిసి పెళ్లికి నో చెప్పిందనే కోపంతో మనోహర్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. 'నేను ఎలాగూ చనిపోతాను.. నువ్వు కూడా నాతోనే రావాలి' అనే వికృత ఆలోచనతో, తన రక్తాన్ని లేదా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఆ యువతి శరీరంలోకి ఎక్కించాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘట్‌కేసర్ పోలీసులు వెంటనే స్పందించారు. మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ రక్తాన్ని అతను ఎక్కడి నుంచి సేకరించాడు? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. బాధితురాలిని వెంటనే ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేమ పేరుతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు ప్రయోగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-3-2026


# ప్రశాంతంగా పది పరీక్షలు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి.. మొదటి రోజు పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్ నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్ష గదుల్లో వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 16 వేల 962 విద్యార్థులకు గాను మొత్తం 16 వేల 941 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో సంబంధిత అధికారులు వెంట ఉన్నారు.

# లబ్ధిదారులకు అందించిన నూతన ఇందిరమ్మ ఇళ్లు

## కేశవపురం, రామోజీ తండాలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభం






**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 14:** మిర్యాలగూడ మండలం కేశవపురం, రామోజీ తండా గ్రామాల్లో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్లను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇళ్లను పొందిన లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ ..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామని తెలిపారు. త్వరలో మిర్యాలగూడ పట్టణంలో మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అధిక స్థానాల్లో ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు నష్టపోతున్న బాధితులకు వెంటనే న్యాయం చేయాలి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 22ఏ వల్ల ఆత్మకూరు గ్రామంలో 463 ఇళ్ల స్థలాలు నష్టపోతున్న బాధితులకు వెంటనే న్యాయం చేయాలని 1908లోని సెక్షన్22ఏ పిఓటి యాక్ట్1997 చట్టాన్ని 9/2026 లో అమలు చేస్తూ ప్రభుత్వం లిస్ట్ విడుదల చేసింది కానీ అప్పుడు గ్రామ పంచాయతీ ఎలక్షన్లో మున్సిపల్ ఎలక్షన్లు ఉన్నందువల్ల ప్రజలలో వ్యతిరేకత వస్తుందని ఆపి ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ పేదలపై బస్మాసుర హస్తం పెట్టి వారి జీవితాలను అయోమయంలో పడేశారు. కష్టపడి కట్టుకున్న ఇల్లు పై తనకు హక్కు లేకుండా మరియు వ్యవసాయ భూములు లేకుండా చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిషేధిత జాబితాలో వచ్చిన పేద ప్రజలకు అందరికీ పట్టాలు ఇవ్వాలని బిజెపి పార్టీ పేదలకు అండగా ఉంటుంది. ఆత్మకూరు(ఎం) మండలంలో ఈ బాధితులు అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామనీ ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు మజ్జిగ నరేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## దుఃఖం మాటున పరీక్షకు హాజరైన విద్యార్థి

### ఒక వైపు పదోవతరగతి పరీక్ష

### మరో వైపు తండ్రి మరణం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14::** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూరేళ్ల ఎల్లయ్య శనివారం రోజు ఉదయం హార్ట్ స్ట్రోక్ తో చనిపోయాడు. వాళ్ళ కుమారుడు హర్షవర్ధన్ శనివారం రోజు ఆ బాధని అంతా దిగమింగుకొని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యాడు.

# ఎస్సీ ఎస్టీ కేసు నిందితుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి

### దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భట్టు రామచంద్రయ్య

### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ

### ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలో మీడియా సమావేశంలో దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామం గంధమల్ల కరుణాకర్ కు సంబంధించిన ఎస్సీ ఎస్టీ కేసులో నిందితులైన వారిని తక్షణమే రిమండ్ చేయాలని కోరడం జరిగింది. నేటి ఆధునాతన కాలంలో కూడా కులం చేత అవమానించబడటం అనాగరికమని ఇది భారత రాజ్యాంగాన్ని దిక్కరించడమే అని తెలంగాణలో ఈ మధ్య దళితుల పైన వేధింపులు మితిమీరుతున్నాయని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని చట్టపరంగా శిక్షించాలి. విచారణ పూర్తి అయినందున వారిని రిమాండ్ తీసుకోవాలని లేని యెడల దళిత ఐక్య సంఘాలు మరియు ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ మరియు సామాజిక సంఘాలు పక్షాన ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,లింగ స్వామి, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ,పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో పండుగ వాతావరణం లో జనసేన పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జి శ్రీ మిరియాల రామకృష్ణ ఆధ్వర్యంలో నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .జనసైనికులు వీరమహిళలతో ర్యాలీ ఖమ్మం పురవీధుల గుండా ఉత్సాహంగా సాగింది . అనంతరం దంసలాపురంలో మిరియాల రామకృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ గడ్డపై జనసేన పార్టీ ఒక అజేయమైన శక్తిగా ఎదుగుతోందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన మూల సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ ప్రతి సామాన్యుడికీ చేరువయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తామని స్పష్టం చేశారు ?రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలొ బండారు రామకృష్ణ , జగన్మోహన్ మిరియాల, తుడుం ఉత్తమ్ రాజ్, దేవేందర్,షైక్ హసీనా, గంగాధర్, గంజి ఉదయ్ ,రాకేష్ చారీ,తాల్లూరి డేవిడ్,పుల్లారావు, అచ్యుత్,సాయికృష్ణ,వంశీ, తదితరులు పాల్గొన్నారు .

## గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు: కలెక్టర్



**మంచిర్యాల మార్చి 14 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా ఉన్నాయని, సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తామని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని సూచించారు. సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్‌కు ఓటీపీ తెలియజేయాలని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్లు మాత్రమే వినియోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లను విక్రయిస్తే నిత్యావసర సరుకుల చట్టం--1955 కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, ఏసీపీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ రివల్యూషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మందమర్రి టౌన్ మార్చి 14 క్రైమ్ మిర్రర్:** మందమర్రి భగత్ సింగ్ రివల్యూషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛంద సేవకుడిగా, పాత్రికేయుడిగా సేవలు అందిస్తున్న అక్బర్ ఖాన్ జన్మదిన వేడుకలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు, యువకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ గడిచిన 15 ఏళ్ల కాలంలో భగత్ సింగ్ పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయిలో ఈ స్వచ్ఛంద సంస్థకు గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ గుర్తింపుకు కారణం మందమర్రి ప్రాంత యువత మాత్రమే అని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ భగత్ సింగ్ రివల్యూషన్ సంఘం మునుముందు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.



# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

(మొదటి పేజీ తరువాయి)

ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

(మొదటి పేజీ తరువాయి)



కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని

అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు.**

ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం. బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా



# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి. పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది.

మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

---

**పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది.**

మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి



# ఈ యుద్ధం ముగిసేదెలా?

ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.



# సి ఎస్ ఆర్ కాలనీలో మొదలైన సి.సి రోడ్డు పనులను పర్యవేక్షించిన.. మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



**ఎల్బీనగర్ మార్చ్ 14 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్,హయత్ నగర్ ప్రాంతంలోని సి.ఎస్.ఆర్ కాలనీ రోడ్డు నెం. 7,8,9 డ 16 లో సుమారు 46.50 లక్షలతో కూడిన మొదలైన సి.సి రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వారితో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు రూ:- 10 కోట్లతో కూడిన అభివృద్ధి పనులను డివిజన్లోని ప్రతి కాలనీలో మిగిలిపోయిన సమస్యలను పూర్తి చేసుకుంటున్నమని,కొత్తగా రాష్ట్రంలో మారిన మూడు కమిషనర్ల కారణంగా కొద్దిగా ఆలస్యమై మళ్ళీ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఒక్కొక్కటిగా పనులను మొదలు పెట్టుకుంటూ మరో రెండు మూడు నెలల వరకు పూర్తయి దిశల వారిగా పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. కాలనీ సంక్షేమ సంఘ పార్క్ మరియు కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో దాదాపు రూ:- 30 లక్షలతో సాంక్షన్ అయిన వాటర్ బోర్లను ఏర్పాటు చేసుకొని వాటికి పవర్ బోర్ల మోటార్లు కూడా ఫిట్టింగ్ చేయించడం జరిగిందన్నారు. నా పదవి పరిమితి లోపు, ప్రతి కాలనీలో తెలియజేసిన ప్రతి సమస్యపై పరిష్కారం చూపే విధంగా సమస్యలు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవడం మరయు దానికి గాను అన్ని విధాలుగా సహకరించిన డివిజన్లోని కాలనీ సంక్షేమ సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రజనీకాంత్,సత్తి పండు,శ్రీనివాస్, గోపాల్ రెడ్డి,ప్రేమ్,మోహన్ రెడ్డి,శ్రీధర్ చారి, రఘు,రాఘ వేందర్,యాదయ్య,వెంకట రెడ్డి, దేవరాజ్,ప్రవీణ్ మరయు చండీశ్వరి కాలనీ, శివగంగా కాలనీ,గాయత్రి నగర్,వీరన్న గుట్ట కాలనీ వాసులు, నాగార్జున కాలనీ మరియు ఇతర కాలనీ సంక్షేమ సభ్యులు,కాలనీ వాసులు మరయు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మన కృషి అగ్రిడ్రోన్ సెంటర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో పాత గుట్ట రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మన కృషి అగ్రి డ్రోన్ సెంటర్" ను ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి అగ్రి డ్రోన్ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని తెలిపారు.అగ్రి డ్రోన్ల ద్వారా పంటలపై మందులు పిచికారీ చేయడం, ఎరువులు వేయడం, పంటల పరిస్థితిని పరిశీలించడం వంటి పనులు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో చేయగలమని అన్నారు.దీని వల్ల రైతుల శ్రమ తగ్గడంతో పాటు దిగుబడులు పెరగడానికి కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు.వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.రైతులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.అనంతరం అగ్రి డ్రోన్ సెంటర్ నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.





# యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగని చెరువులో గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం తోపుగని చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నిండేలా చేసి ప్రజలకు, రైతులకు నీరు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండడంతో పరిసర ప్రాంతాల చెరువులు కూడా నింపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

యాదగిరిగుట్ట నుండి వంగపల్లి, రామాజీపేట, తాళ్లగూడెం తదితరంగా 15కు పైగా గ్రామాలకు చెరువులు నింపి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.చెరువులు నిండడంతో రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. దివాలాలుపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే ఆరెగూడెం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మోటకొండూరు పట్టణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి కూడా శంకుస్థాపన నిర్వహించారు.అదేవిధంగా స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కూరగాయల మార్కెట్ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మహిళా సంఘాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు , సర్పంచులు, మండల నాయకులు,మాజీ ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడు , పెన్నులు బహూకరించిన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ శనివారం రోజున విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని,భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు.పదవ తరగతి పరీక్షలను బాగా రాసి,మంచి మార్కులను సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా,తమ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు.పుస్తకాలతో పాటు,సమాజాన్ని చదివి,మంచి పౌరులుగా రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో సాయితేజ, నరేందర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.. పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు....



కొండాపూర్ క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ అల్లా ఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో మార్తాండ నగర్ లో శనివారం రోజు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి స్థానిక నాయకులతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, సీనియర్ నాయకులు అదర్స్ రెడ్డి, కలిదిండి రోజా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్, మమత, రామక్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి, మాజిద్, సంతోష్ నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 47వ డివిజన్ ఇస్లాంపేటలో తోట కుటుంబం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ముస్లింల అతి పెద్ద పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా బొక్కల గడ్డ ప్రాంతంలోని ఇస్లాంపెట్ మస్జీద్ లో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ముస్లిం సోదర సోదరీమణులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన సమయం అని ఈ నెలలో ముస్లిం సోదర సోదరీమణులు 30 రోజుల పాటు ఉపవాస దీక్ష (రోజా) ప్రత్యేక ప్రార్థనలు (తరాభీ) మరియు దానధర్మాలు (జకాత్) ఆచరిస్తారని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం ఖర్జూర పండుతో దీక్ష విరమిస్తారని హలీం, బిర్యానీ, షీర్ కుర్మా వంటి రుచికరమైన వంటకాలు ఈ పండగ ప్రత్యేకతలని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు లేకుండా కఠిన ఉపవాసం చేయటం ఇది స్వీయ నియంత్రణను నేర్పుతోందని కొనియాడుతూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ముస్లిం సోదరులను అలింగణం చేసుకున్నారు.తదనంతరం ముస్లిం మత పెద్దలు తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, తోట రమేష్ లకు వారి పవిత్ర గ్రంథందివ్య ఖురాన్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం,తోట రమేష్, మాటేటి కిరణ్, చిన్న మల్లేశం,జానీ భాయ్, బద్రుల్ల, జాకీర్, బాబా, కిషన్ నాయక్,రవీందర్, వీరేందర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం పంక్షన్ హాల్ తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం శనివారం రోజు జరిగింది.తెలంగాణకు చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు,సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల మాట్లాడుతూ గతంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పనిచేశాను, ముందుగా ఒక విషయం చెప్పుకోవాలి నేను ఒక కరణం ముద్దుబిడ్డను అని చెప్పుకోవడం నాకు గర్వకారణం,శనివారం రోజు జరుగుతున్న ఈ సమావేశం సాధారణ సమావేశం కాదనీ ఈ సమావేశం మన చరిత్రను గుర్తు చేసేదనీ అన్నారు.ఒకప్పుడు గ్రామ గుండెల్లో వెలుగులు వెలిగించిన చేతులు మనవి.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన అడుగులు మనవి,న్యాయం చెప్పిన స్వరం మనది.కానీ ఈ రోజు పరిస్థితి ఏమిటి?గ్రామాల్లో మనకు ఉన్న పరపతి తగ్గిపోయింది.కొన్ని చోట్ల అవమానాలు కూడా ఎదుర్కొంటున్నాం అని అన్నారు. ఒకప్పుడు పులిలా జీవించిన మనం, ఇప్పుడు పిల్లిలా బ్రతుకుతున్న పరిస్థితి వచ్చింది. దానికి ప్రధాన కారణం ఏమిటంటే మన మధ్య ఐక్యత లేకపోవడం. మనలో చాలా మందిలో ఒక భావన పెరిగింది “నేను లాభపడకపోయినా పర్వాలేదు, నా పక్కవాడు లాభపడకూడదు” అనే భావన.ఈ భావనతో మన సమాజం ముందుకు వెళ్లదు. ఒకరి బాధ అందరి బాధ కావాలి. ఒకరి విజయం అందరి విజయం కావాలి.అప్పుడే మన సమాజం బలపడుతుంది,అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ సమావేశం కేవలం మన కోసం కాదు.మన తర్వాతి తరం మనలాగే కష్టాలు పడకూడదనే సంకల్పంతో జరుగుతున్న సమావేశం అని నేను భావిస్తున్నాను.మనము విడిపోయితే మన చరిత్ర మసక బారుతుంది.మనము కలిస్తేమన చరిత్ర మళ్లీ ప్రకాశిస్తుంది. ఒక మహిళగా నేను చెప్పేది ఒక్కటే ఇంటిని నిలబెట్టేది మహిళ అయితే,మన సమాజాన్ని నిలబెట్టేది ఐక్యత. అందుకే మన చేతులు మళ్లీ కలవాలి.మన స్వరం మళ్లీ గర్జించాలి అని పిలుపునిచ్చారు. మన మధ్య దూరం పెరుగుతుందని,మన గౌరవం మెల్లగా తగ్గిపోతుందని గ్రహించిన మన అందరి ప్రియమైన బంధువు బండారు రాంప్రసాద్ రావు అన్న.ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం.వారి కృషి వల్లనే శనివారం రోజున మనం అందరం ఒకే వేదికపై కలిసే అవకాశం వచ్చింది. అందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా మాటలను ఇక్కడ ముగిస్తున్నాను అని జై హిందూ! జై తెలంగాణ! అంటూ ముగించారు.ఈ కార్యక్రమంలో చకిలం అనిల్ కుమార్,చందుపట్ల వెంకటేశ్వర రావు,కరణం నాయకులు అందరూ పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఈపీఎఫ్ను రద్దుచేసి జిపిఎఫ్ గా మార్చాలని వినతి

## సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపిన ప్రభుత్వ విప్ ఐలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** ఈ పి ఎఫ్ నుండి జీపీఎఫ్ కు మార్పు విషయంలో 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ,ప్రస్తుతం ఈ పి ఎఫ్ విధానంలో ఉండడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం నిరంతర పెన్షన్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు మరియు వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వివరించారు.అలాగే వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు కూడా అధికమవుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగికి ఉండాల్సిన హక్కు అని కార్మికులు తెలిపారు.1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులను ఈ పి ఎఫ్ విధానం నుండి జీపీఎఫ్ విధానానికి మార్చి,వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకీ విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యను ఎమ్మెల్యే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం వద్ద ప్రస్తావించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1104 జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి , మీర్జా షకీల్ బేగ్, టి రమేష్ రెడ్డి, బొట్ల రాజేశ్వర్,గుమ్మడి ఆంజనేయులు,బండపల్లి ఆంజనేయులు, బాబురావు, నానచర్ల నరసింహ, రాజమల్లయ్య,సత్తయ్య, ఉప్పలయ్య,కే శ్రీనివాస్ మరియు విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ పాల్గొన్నారు.





## ఎస్సీ వర్గీకరణను కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి విజ్ఞప్తి చేసిన ఎమ్మార్పీఎస్ అధినేత'పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 14:** కర్ణాటక రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలుకు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం సమర్పించారు.ఈ మేరకు బెంగళూరులో కర్ణాటక రాష్ట్ర ప్రతినిధులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని కలవడం జరిగింది.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా కర్ణాటక రాష్ట్రంలో మాదిగలు వర్గీకరణ జరగాలని పోరాటాలు నిర్వహించిన సందర్భంగా ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా అమలులోకి తీసుకురావాలని మందకృష్ణ మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఉద్యమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా జబ్బులను ముందే కనిపెట్టి తగు చికిత్స పొందవచ్చు

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 14 (క్రైమ్ మిర్రర్) :** నేను బాగున్నాను నా ఆరోగ్యం బాగుందంటూ ఎవరూ కూడా ఆరోగ్య పరీక్షలు చేయించుకోకుండా ఉండకూడదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. హీరో నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మందలపు సాయిబాబా చౌదరి కెపిహెచ్బి కాలనీ వసంత నగర్లలో మూడు రోజులు పాటు ఏర్పాటు చేసిన క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సమయంలో వందల సంఖ్యలో మహిళలు పురుషులు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు .ఈ శిబిరం నేడు కూడా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం జబ్బులను ముందే కనిపెట్టి తగు చికిత్సలు తీసుకోవడం ద్వారా మనిషి పూర్తి జీవితకాలం ఆరోగ్యంగా ఉండగలుగుతాడన్నారు. బాలకృష్ణ ఆధ్వర్యంలోని క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల మందికి క్యాన్సర్ చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. సంచార వైద్యశాల ఏర్పాటు చేసి నగరంలోని అన్ని ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించి ముందే క్యాన్సర్ రోగులను గుర్తించడం ద్వారా వారికి అవసరమైన చికిత్సలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. బసవతారకం ఆసుపత్రి డాక్టర్ మాట్లాడుతూ మహిళలకు క్యాన్సర్ టెస్టులు నిర్వహించి అప్పటికప్పుడే వాటి ఫలితాలను బట్టి అవసరమైన వారికి తగు సూచనలు సలహాలు చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గాదే శివా చౌదరి, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను పున ప్రారంభించిన జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమరి టౌన్ మార్చి 14 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా లోని స్థానిక సి ఈ ఆర్ క్లబ్ నందు గల స్విమ్మింగ్ పూల్ ను శనివారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్మింగ్ శిక్షణకు వచ్చువారు స్విమ్మింగ్ పూల్ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.స్విమ్మింగ్ కోచ్ యొక్క పర్యవేక్షణలో శిక్షణ తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.ఎల్ ప్రసాద్, మందమర్రి బ్రాంచ్ ఏఐటీయూసీ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, డివైపిఎం ఆసిఫ్, సివిల్ ఎస్ ఈ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఎస్ఈ ఎలక్ట్రికల్ నరేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ అధికారులు, గుర్తింపు సంఘం ఏరియా నాయకులు, పి.బానయ్య, ఈ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మందమర్రి టౌన్ మార్చి 14 క్రైమ్ మిర్రర్ :** మందమర్రి ఏరియా ఇల్లందు క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారని అని తెలిపారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ అవకాశాలు కల్పించి ప్రొత్సహించాలే కానీ మహిళలు అన్నిరంగాల్లో మగవారికి ధీటుగా రాణిస్తారని అన్నారు. నేడు మహిళలు వివిధరాంగాల్లో సత్తాచాటుతూ కొన్ని రంగాలను తెలిపారు.జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత పదవి నుండి నేడు అన్ని రంగాలలో స్త్రీలు సత్తా చాటుతున్నారని అన్నారు. సింగరేణిలోనూ మహిళలు అన్ని విభాగాల్లో అండర్ గ్రౌండ్ విధుల్లో కూడా రాణిస్తున్నారని వారికి కావాల్సిన కనీస వసతులు కల్పిస్తున్నామని పనిప్రదేశాల్లో వారి రక్షణ కోసం తగు చర్యలు తీసుకొని వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ముందస్తుగా నిర్వహించిన క్రీడలలో పాల్గొని గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశామని అన్నారు. పోష్ చట్టం పై అవగాహన కోసం నిర్వహించిన పరీక్షలో మంచి మార్కులు సాధించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, డీజీఎం పర్సనల్ అశోక్,,డివై ఫైనాన్స్ మేనేజర్ సరిత, లేడీస్ క్లబ్ ట్రెజరర్ కవిత,లేడీస్ క్లబ్ మెంబర్స్,జిఎం కార్యాలయ సిబ్బంది,సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### నర్సరీని సందర్శించిన సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్

**చిట్యాల క్రైమ్ మిర్రర్::** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా శనివారం చిన్నకపర్తి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మరియు పాలక వర్గ సభ్యులు కలిసి స్థానిక నర్సరీని సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించారు గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వీధి పచ్చదనంతో విరాజిల్లాలని సర్పంచ్ ఆకాంక్షించారు. “గ్రామంలో మొక్క లేని ఇల్లు ఉండకూడదు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని సర్పంచ్ సుందరయ్య యాదవ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రణాళిక అమలు: 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా గ్రామ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు ఇరమళ్ళ దయాకర్, రొండి నర్సింహా, దేశాపాక మధు, పెర్కా నాగరాజు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ నేత "నీలం మధు" జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలతో అభిమానుల ప్రత్యేక వేడుకలు

## నీలం మధు జన్మదినాన్ని సామాజిక సేవా దినంగా నిర్వహణ

## ఆసుపత్రులు, ఆశ్రమాలు, పాఠశాలల్లో సహాయ కార్యక్రమాలు

## రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పలు సేవా కార్యక్రమాలు





**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 14:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అన్నదానం, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు, పాఠశాల విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం లో విద్యార్థులు మరియు యువసేన సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఆర్వీఎం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయగా, శామీర్పేట్‌లో మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండల కేంద్రంలో జన్మదిన కార్యక్రమాలు నిర్వహించగా, కరీంనగర్ పట్టణంలోని వీరభద్రస్వామి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. అలాగే కరీంనగర్ రామడుగు మండల కేంద్రంలో కూడా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గం ఝురాసంఘంలో అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు పాఠశాల సంచులు పంపిణీ చేశారు. అనంతరం ఇస్నాపూర్ పెద్దమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. తెలంగాణ సంస్థలు మరియు ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఇంద్రేశం మున్సిపాలిటీలో శివనగర్ ప్రాంతంలో ఉన్న సేవా సంస్థలో కేక్ కటింగ్, విద్యార్థు లకు అన్నదానం నిర్వహించారు. చిట్కుల్ హనుమాన్ యువత ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల సేవా ఆశ్రమంలో అన్నదానం చేశారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రి వద్ద కూడా అన్నదానం నిర్వహించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లిలో వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, జిన్నారం మున్సిపాలిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ అభిమానులు మరియు యువసేన సభ్యులు సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినాన్ని సామాజిక సేవా దినంగా నిర్వహించారు.

# ఎండల తీవ్రత పెరుగుతుంది

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** వేసవి కాలం ప్రారంభమైనప్పటి నుంచి రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరిరక్షణపై మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీటి లోపం, అలసట, తల తిరగడం, సన్‌స్ట్రోక్ వంటి సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో అవసరం లేకుండా బయట తిరగకుండా ఉండటం మంచిదని చెప్పారు. ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రంగా ఉండే అవకాశం ఉండడంతో ఆ సమయంలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా తలకు టోపీ లేదా గుడ్డ కప్పుకోవాలని సూచించారు. అలాగే గొడుగు ఉపయోగించడం, నీడ ఉన్న ప్రదేశాల్లోనే ఎక్కువగా ఉండేందుకు ప్రయత్నించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. శరీరంలో నీటి లోపం రాకుండా ఉండేందుకు రోజంతా తరచూ నీళ్లు తాగడం చాలా ముఖ్యమని డాక్టర్ వైభవ్ రెడ్డి తెలిపారు. ఒకేసారి ఎక్కువ నీళ్లు తాగే బదులు కొద్దికొద్దిగా తరచూ తాగడం మంచిదని చెప్పారు. అలాగే కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉండటంతో పాటు శక్తి కూడా లభిస్తుందని వివరించారు. వేసవి కాలంలో ఆహార విషయంలో కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కువగా తేలికపాటి ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఆహారంలో చేర్చుకోవడం మంచిదని తెలిపారు. ఎక్కువగా మసాలా పదార్థాలు, వేయించిన ఆహారం తీసుకోవడం తగ్గిస్తే శరీరానికి మేలు జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ఎండల ప్రభావానికి త్వరగా గురయ్యే అవకాశాలు ఉంటాయని డాక్టర్ వైభవ్ రెడ్డి తెలిపారు. అందువల్ల వీరు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే పిల్లలకు తగినంత నీళ్లు ఇవ్వడం, బయట ఆడుకునే సమయంలో ఎక్కువసేపు ఎండలో ఉండకుండా చూడడం తల్లిదండ్రుల బాధ్యత అని చెప్పారు. అధిక వేడి కారణంగా తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమటలు ఎక్కువగా రావడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప వైద్యుడిని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఇవి సన్‌స్ట్రోక్‌కు సంకేతాలు కావచ్చని హెచ్చరించారు. అలాగే రోజువారీ పనుల కోసం బయటకు వెళ్లే కార్మికులు, రైతులు, ఆటో డ్రైవర్లు, నిర్మాణ కార్మికులు వంటి వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ వైభవ్ రెడ్డి సూచించారు. వీరు పని చేసే సమయంలో తరచూ విరామం తీసుకోవడం, నీడలో విశ్రాంతి తీసుకోవడం, ఎక్కువగా నీళ్లు తాగడం వంటి చర్యలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే వేసవి కాలాన్ని సురక్షితంగా గడపవచ్చని, ఆరోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. వేసవి కాలంలో ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.

## మునుగోడులో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఫ్లెక్సీలు పెట్టకూడదు

### అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు




మునుగోడు క్రైమ్ మిర్రర్ (మార్చ్ 14) : మునుగోడు చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి పోస్టర్ లు, గానీ,మరణించిన వారి ఫ్లెక్సీలు గానీ, మరియు ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లెక్సీలు పెట్టకూడదని అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు ఆధ్వర్యములో శనివారం రోజు గమనిక బోర్డు కు సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు..ప్రతి ఒక్కరు కోట్లమందికి వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు..అంబేద్కర్ గారిని గౌరవిస్తూ వివిధ పార్టీల,యువజన సంఘాల,మరియు ప్రజలు ఎవరు కూడా ఫ్లెక్సీలు పెట్టకూడదని కోరారు..నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..

# సంస్థాన్ లో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

### మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 14( క్రైమ్ మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండలంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యావి. నారాయణపురం మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్దులకు 402 మంది హాజరు అయ్యారు.మండలలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ముందే చెకింగ్ చేసి పరీక్ష హాల్ లోపడికి పంపారు. మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్దులకు 402 మంది హాజరు అయ్యారని మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు తెలిపారు.. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు..






## జాతీయ రహదారి వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలి

### ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప




**కూకట్‌పల్లి, మార్చి 14 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ రహదారి వారోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉండాలని సూచించారు. అలాగే కారు వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసుల చర్యలు



**కూకట్‌పల్లి, మార్చి 14 (క్రైమ్ మిర్రర్):** నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం కూకట్ పల్లి , కుత్బుల్లాపూర్ డీసీపీ ట్రాఫిక్--2 శేషాద్రిని రెడ్డి , కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకయ్య ఆధ్వర్యంలో మూసాపేట్ మెయిన్ రోడ్ నుండి అంజయ్య నగర్‌కు వెళ్లే మార్గంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న వివిధ ఫుడ్ స్టాళ్లు, షాపులను తొలగించారు. అలాగే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల పాదచారులు రోడ్డుపై నడవాల్సి వస్తోందని, దాంతో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఇకపై ఫుట్‌పాత్ ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ ట్రాఫిక్--2 శేషాద్రిని రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,దైద రవీందర్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందమళ్ళ శిశుపాల్ రెడ్డి కుమారుడి వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్, గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోళ్ళ వెంకట్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి యం ఎస్ మాజీ చైర్మెన్ నేతకాని కృష్ణయ్య చెరువుగట్టు గ్రామ సర్పంచ్ గడుసు శశిధర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుత్తా వెంకట్రామిరెడ్డి, ప్రజాపతి శ్రీశైలం,రెముడాల లింగస్వామి,అంజయ్య, దశరథ, నీలకంఠ లింగస్వామి,అంజయ్య, రాములు,శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.





# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

## పరీక్ష కేంద్రాల వద్ద సందడి....కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు...

**చౌటుప్పల్,మార్చి 14 క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 14 శనివారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ లోని పలు పరీక్ష కేంద్రాల వద్ద సందడి నెలకొన్నది. విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రంలోని విద్యార్థులను పంపించారు. పరీక్ష కేంద్రాలలో అధికారులు మౌలిక వసతులు విద్యార్థులకు ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

**క్షుణ్ణంగా తనిఖీ చేసి....**

పదో తరగతి పరీక్షలు మొదటి రోజు కావడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్లను చూసుకున్నారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.అధికారులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపిస్తున్నారు.

**విద్యార్థుల కోసం ప్రత్యేక సౌకర్యాలు...**

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలలో నీరు, విద్యుత్ సౌకర్యాలు, విద్యార్థులు ఎవరైనా అస్వస్థకు గురైతే తక్షణమే చికిత్స అందించేందుకు ప్రతి ఎగ్జామ్స్ సెంటర్లో వైద్య సదుపాయాలను విద్యార్థుల కోసం అధికారులు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు పేర్కొన్నారు.

**మొదటిరోజు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు ...**


చౌటుప్పల్ మండల విద్యాధికారి తెలిపిన వివరాలు ప్రకారం.. పదో తరగతి పరీక్షల నిర్వహించేందుకు మొత్తం ఏడు సెంటర్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో జడ్.పి.హెచ్.ఎస్ చౌటుప్పల్, మల్లికార్జున హై స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ తంగడపల్లి, అన్న మెమోరియల్ హై స్కూల్, సాన్ జాన్ హై స్కూల్, కృష్ణవేణి హై స్కూల్, లక్కారం ఆదర్శ పాఠశాల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 1275 విద్యార్థులకు గాను 1272 విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.ముగ్గురు విద్యార్థులు గైరిహాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

# లక్ష్మి నర్సింహా రెడ్డి కి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు,ప్రజా నాట్య మండలి కళాకారులు కా, గుత్తా లక్ష్మి నర్సింహా రెడ్డి (90) అనారోగ్యం కారణంగా మరణించడం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన లక్ష్మీ నర్సింహా రెడ్డి మృతదేహం పై శనివారం నాడు ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి వారు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు ఎదురైనా కడవరకు ఎర్రజెండాను వదలని నిజమైన కమ్యూనిస్టు గా లక్ష్మి నర్సింహా రెడ్డి నిలిచారని కొనియాడారు. అమరజీవి కా, నర్రా రాఘవరెడ్డి పల్లె సుద్దులు చెప్పే కళాకారుల బృందం తర్వాత మరో కళాకారుల బృందానికి నాయకత్వం వహించిన ప్రజా నాట్య మండలి కళాకారుడిగా వివిధ గ్రామాల లో కళా ప్రదర్శనలు ఇచ్చిన ప్రజా కళాకారుడు లక్ష్మి నర్సింహా రెడ్డి అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. వారి మరణం పట్ల తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి , రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, చింతపల్లి క్రిష్ణయ్య, బూరుగు విజయ్ కుమార్,కొంపెల్లి రమేష్, నర్రా బిక్షం రెడ్డి, శ్రీను, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ దేశపాక లత రాజేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కౌన్సిలర్ దేశపాక లత రాజేష్ తన 7 వ వార్డులో ఆడపిల్ల పెళ్లయితే ఆడపడుచు పెళ్లి కానుకగా 15116/- ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారము ఈరోజు తన 7 వార్డుకి చెందిన బోల్లగిరి యాదయ్య ముత్యాలమ్మ కూతురి వివాహానికి రూ 15116/- అందివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ,పోకల సామ్యూల్,పోకల అశోక్,ఏసురత్నం,సుందర్, యాదయ్య, నాగరాజు,సుధాకర్,వార్డు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ లో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

## మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14( క్రైమ్ మిర్రర్) :** సంస్థాన్ నారాయణపురం మండలంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యావి. నారాయణపురం మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్థులకు 402 మంది హాజరు అయ్యారు.మండలలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ముందే చెకింగ్ చేసి పరీక్ష హాల్ లోపడికి పంపారు. మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్థులకు 402 మంది హాజరు అయ్యారని మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు తెలిపారు.. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు..



# క్రమశిక్షణ, దానగుణం, సహనం రంజాన్ మాసం మనకు నేర్పే మంచి విషయాలు శ్రీ ఏలూరు శ్రీనివాసరావు గారు రాష్ట్ర అధ్యక్షులు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ , శ్రీనివాస్ రెడ్డి గారు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రెవెన్యూ, హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ ఏలూరు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు, సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం, అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి విజయకుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కష్టాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, కొనిదెన శ్రీనివాసరావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,షేక్ అస్లాం, సయ్యద్ జిలాని,ఏమే హలీం గారు,ఎండి ముజాహిద్ గారు, ఏం ఏ గౌస్, తాజుద్దీన్, జహీరుద్దీన్,జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, పరిశిక పుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్నూర్ శ్రీ వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపిక

## మార్చి 16న సర్వేలులో స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపికలు: ఎంఈఓ జి. శ్రీనివాసులు



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక పరీక్షలు ఈనెల 16 సోమవారం నాడు సర్వేలులోని టీఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలతో కలిసి ఈ వివరాలను వెల్లడించారు. ఈ ఎంపికలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ముఖ్యంగా దొడ్డి కాళ్ళు, ఫ్లాట్ ఫీట్, వెన్నెముక వంగిన వారు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, బౌ లెగ్స్ ఉన్న వారు ఈ పరీక్షలకు అనర్హులని ఆయన స్పష్టం చేశారు. ఎంపికలో భాగంగా విద్యార్థులకు ఎత్తుకు తగ్గ బరువు పరీక్షతో పాటు..30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, 6ఇ10 మీటర్ల షటిల్ రన్, మెడిసన్ త్రో బాల్, వర్టికల్ జంప్ మరియు ఫ్లెక్సీబిలిటీ టెస్టులు నిర్వహిస్తారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు తమ వెంట 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికెట్, 3వ తరగతి పాస్ సర్టిఫికెట్, కుల మరియు జనన ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలి. ఈ అవకాశాన్ని మండలంలోని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోన్ రెడ్డి యాదయ్య తల్లీ కోన్ రెడ్డి ఈదమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యం తో మరణించారు విషయం తెలుసుకున్న నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు. పూల మాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం ఈ యొక్క ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఒకటవ వార్డ్ నెంబర్ బల్గూరి శివసాగర్ చేతులు మీదిగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహా, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, బద్దం గిరి,కోన్ రెడ్డి చిన్న నరసింహా, శ్రీరామ్,సికిలమెట్ల సాయి, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పోలియోను జయించిన పట్టుదల...
# స్క్రైబ్ సహాయంతో పదో పరీక్ష

## చేతులు సరిగా పనిచేయకపోయినా చదువుపై మక్కువతో ముందుకు

## మిర్యాలగూడలో పరీక్షకు హాజరైన యాద్గార్‌పల్లి విద్యార్థిని వెన్నెల



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 14:** పుట్టుకతోనే పోలియో కారణంగా చేతులు, కాళ్లు సరిగా పనిచేయకపోయినా చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థిని వెన్నెల శనివారం ఎస్ఎస్సీ పరీక్షకు హాజరయ్యింది. చేతితో స్వయంగా రాయడం కష్టంగా ఉండటంతో జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో అదే పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థినిని స్క్రైబ్‌గా (రాసేవారిగా) నియమించారు. ఆమె సహాయంతో మిర్యాలగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో వెన్నెల పరీక్ష రాశారు. తన కుమార్తెకు చిన్నప్పటి నుంచే చదువుపై మంచి ఆసక్తి ఉందని, శారీరక సమస్యలు ఉన్నప్పటికీ చదువును కొనసాగిస్తూ పదో తరగతి వరకు చేరుకుందని వెన్నెల తండ్రి రవి తెలిపారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఈసారి పదో తరగతి పరీక్షలలో ప్రత్యేక అనుమతితో మొత్తం 13 మంది విద్యార్థులకు స్క్రైబ్‌లను నియమించినట్లు అధికారులు తెలిపారు. మిర్యాలగూడలోని అభ్యస్ టెక్నో స్కూల్ కేంద్రం ఎండీ దిల్షాద్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉండగా పదో తరగతి పరీక్షల్లో మొత్తం ఏడు సబ్జెక్టులకు పరీక్షలు ఉండగా, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఒక సబ్జెక్టు మినహాయింపు అవకాశం ఉంది. ఆ ప్రకారం వెన్నెలకు ఇంగ్లీష్ పరీక్ష మినహాయింపు ఇచ్చినట్లు తెలిసింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా వెన్నెల చూపుతున్న పట్టుదల పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

# ముస్లింలతో ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఇఫ్తార్ విందు

### ఇస్లాంపూర్‌లో రంజాన్ 24వ రోజు కార్యక్రమం

### మైనారిటీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 14:** మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డు ఇస్లాంపూర్‌లో శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ ఘని, కౌన్సిలర్ ఫరూక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింలకు అభినందనలు తెలిపారు. 24 రోజులుగా విజయవంతంగా ఉపవాసాలు కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర ఉపవాసాలను భక్తి శ్రద్ధలతో పూర్తి చేసుకొని అల్లాహ్ ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. మిర్యాలగూడలో ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో జీవిస్తూ పరస్పరం గౌరవించుకోవాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, షేక్ అబ్దుల్లా, ఇంద్రకుమార్, రవి నాయక్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపాలిటీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**మందమర్రి టౌన్ మార్చి 14 క్రైమ్ మిర్రర్:** మందమర్రి మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్య ఆరోగ్య శాఖ నిపుణులచే ఉచిత వైద్య శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాపాక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై వారి చేతులమీదుగా ప్రారంభించారని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ మనసా పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నీరజ ఆయుర్వేద వైద్యురాలు పాల్గొన్నారు అని అన్నారు. మున్సిపల్ పారిశుద్య సిబ్బందికి ,కార్యాలయ సిబ్బందికి, మెప్మా రిసోర్స్ పర్సన్లకి, ఓబిలు మెప్మా సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి.పి.షుగర్ వంటి పరీక్షల కోసం రక్త నమూనాలు తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసి వైద్య పరీక్షలు చేసి అదేవిధంగా బి.పి షుగర్, థైరాయిడ్ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుద్య సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావంతో వారందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఈ.వసంత్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.గోపీకృష్ణ, ఇన్‌చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఎ. రఘురాం, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టమ్ మేనేజర్ ఎ. శిరీష్,అదేవిధంగా ఎం.ఎల్.హెచ్.పి లు భవాని, శరత్, స్వర్ణలత, సూపర్వైజర్ ఎ. విజయ, ఎ.ఎన్.ఎం లు సుజాత, అనిత, ల్యాబ్ టెక్నీషియన్ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంతంగా ' పది ' పరీక్షలు ప్రారంభం

## నేరేడుచర్లలో 4 కేంద్రాల్లో నిర్వహణ

### 676 మంది విద్యార్థులు హాజరు ..మండల విద్యాధికారి బాలు నాయక్

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్ల మధ్య లాంగ్వేజ్--1 తెలుగు పేపర్ నిర్వహించారు. మొత్తం 676 మంది విద్యార్థులకు గాను అందరూ విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి బాలు నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించగా, విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే పరీక్ష హాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వారు తెలిపారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చౌటుప్పల్,మార్చి14, క్రైమ్ మిర్రర్:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... మహబూబాద్ జిల్లా, దంతపల్లి మండలం, దాట్ల గ్రామానికి చెందిన వీరబోయిన కమల్ హాసన్ (28) శనివారం అవెంజర్ బైక్ నెంబర్ టీఎస్ 10 ఈ వై 5261 నెంబర్ గల వాహనంపై కాచిగూడ హైదరాబాద్ నుండి తన స్వగ్రామం దాట్ల గ్రామం , దంతపల్లి మండలం వెళ్తుండగా మార్గమధ్యలో సుమారు సాయంత్రం 07 గంటల సమయంలో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం బ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని కమల్ హాసన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. వ్యక్తి మృతి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన శిరస్సు కల్పన భర్త పేరు ప్రభాకర్, వయస్సు 33 సంవత్సరములు, కులం వడ్డెర. తన భర్త చేసిన అప్పుల విషయంలో భార్య భర్తల మధ్య చిన్నపాటి గొడవ జరిగి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిన్న అనగా గురువారం రోజున సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినదని, మృతురాలికి 12 సంవత్సరాల వయస్సు గల కుమారుడు యశ్వంత్ కుమార్ ఉన్నాడని, మృతురాలి తల్లి ఓర్సు ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు

## మైనర్ల కు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన: సి ఐ డి రాజు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి పరిధిలో శని వారం సిఐ నాంపల్లి సిఐ డి రాజు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ల కు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ ఎవరైతే మైనర్లు వాహనాలు నడుపుతున్నారో, రాష్ డ్రైవింగ్ చేస్తున్నారో వారిని స్టేషన్ తీసుకువెళ్లి వారికి కౌన్సిలింగ్ వారి తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ విధంగా వాహనాలు నడిపిన మైనర్ల కు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెంబాయి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా వేసవికాలం నీటి సమస్య రాకుండా ముందస్తుగా మోటార్ రిపేర్ చేయబడినది పైప్ లైన్లు లీకేజీ లేకుండ సర్పంచ్ అలివేలు వెంకన్న, పొనుగోటి శంకర్రావు, ఓర్సు శ్రీరాములు, గుణగంటి బిక్షపతి, శ్రీను సత్యనారాయణ, లింగయ్య,పానుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు





## అఖిల్ అక్కినేని 'లెనిన్' మూవీలో 'భారతి'గా భాగ్యశ్రీ బోర్సే...

అక్కినేని అఖిల్ హీరోగా, మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలకమైన అప్డేట్ ఇచ్చారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె 'భారతి' అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకుంది. "లెనిన్ ప్రేమ.. భారతిని పరిచయం చేస్తున్నాం" అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అంతేకాకుండా, సినిమా నుంచి మొదటి సింగిల్‌ను జనవరి 5న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టర్ ద్వారా 2026 వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

## పెద్దితో అప్పలసూరి సవాల్



రామ్‌చరణ్ 'పెద్ది' వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది. కానీ ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఫస్ట్ గ్లింప్స్ మొదలుకొని, కొద్ది రోజుల క్రితం విడుదలైన 'చికిరి చికిరి' పాట వరకూ ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాకు మరింత ఊపుని తీసుచ్చాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమాలోని ప్రధాన పాత్రల్ని ఒక్కొక్కటిగా పరిచయం చేస్తున్నారు. సోమవారం అప్పలసూరి పాత్రలో జగపతిబాబు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఇందులో ఆయన సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఇంటెన్స్‌గా కనిపిస్తున్నారు. నెగెటివ్ షేడ్స్‌తో సాగే ఈ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు. జాన్వీకపూర్, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, నిర్మాణం: వృద్ధి సినిమాస్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.



## శేఖర్ కమ్ములతో పోల్చుతున్నారు!

'పతంగ్' చిత్రానికి అంతటా హిట్‌టాక్ వచ్చిందని, స్థానిక పతంగుల క్రీడ నేపథ్యంలో ఈ తరహా సినిమా తీయడం ఛాలెంజింగ్‌గా అనిపించిందని చెప్పారు చిత్ర దర్శకుడు ప్రణీత్ పత్తిపాటి. నూతన తారాగణంతో తెరకెక్కిన 'పతంగ్' చిత్రాన్ని విజయ్‌శేఖర్ అన్నే, సంపత్ మకా, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా సోమవారం దర్శకుడు ప్రణీత్ పత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ తన స్వస్థలం అని, రామానాయుడు ఫిల్మ్ స్కూల్‌లో డీఎఫ్ టెక్ చేశానని, దర్శకుడిగా తన తొలి చిత్రమిదని తెలిపారు. రగ్బీలాంటి విదేశీ క్రీడలతో సినిమాలు తీసిన మనం, స్థానిక క్రీడ అయిన పతంగుల పోటీని ఎందుకు తెరకెక్కించకూడదనే ఆలోచనతో ఈ సినిమా తీశానన్నారు. పతంగులు ఎగిరే దృశ్యాలను రియల్ ఫీల్‌తో సీజీలో చూపించామని, అందుకే సినిమా విడుదలకు రెండేళ్ల టైమ్ పట్టిందని ప్రణీత్ పత్తిపాటి పేర్కొన్నారు. ఈ సినిమా మేకింగ్ ట్కస్టైల్‌ని చూసిన కొందరు మిత్రులు తనను దర్శకుడు శేఖర్ కమ్ములతో పోల్చుతున్నారని, అదొక గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. జనవరి 1న ఈ చిత్రాన్ని ఓవర్‌సీస్‌లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని, వాణిజ్య కథాంశాలను వినోదాత్మక కోణంలో చూపించడం తనకు బాగా ఇష్టమని, తదుపరి చిత్రాన్ని మరింత హాస్యప్రధానంగా రూపొందించబోతున్నానని ప్రణీత్ పత్తిపాటి తెలిపారు.



## లోకం తీరింతే.. నువ్వే మారాలంతే..

అన్వేష్ మైఖేల్, కావ్య కళ్యాణ్‌రామ్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వాట్స్ అప్ నరేష్'. సి.వి.విశాల్ దర్శకుడు. భాగ్యలక్ష్మీ చింత నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను ఆదివారం విడుదల చేశారు. 'ఎనిమిదికోట్లు కట్నంగా ఇస్తే, ఎన్ని కాలాలైనా వెయిట్ చేస్తా..' అనే డైలాగ్‌తో హీరో పాత్రను పరిచయం చేస్తూ గ్లింప్స్ మొదలైంది. చివర్లో హీరోయిన్ పాత్ర పరిచయం కూడా ఫ్రెష్‌గా అనిపించింది. గింప్స్ నేపథ్యంలో 'లోకం తీరింతే.. నువ్వే మారాలంతే.. లొల్లె ఒద్దంటే.. తెలివిని కప్పెట్టంతే..' అంటూ వినిపిస్తున్న పాట చిత్ర కథా నేపథ్యాన్ని ఆవిష్కరిస్తూవుంది. సాఫ్ట్‌వేర్ లైఫ్, ప్రేమ, కుటుంబం ఇలా అన్నిరకాల అంశాల మేళవింపుగా ఈ సినిమా రూపొందిందని గ్లింప్స్ చెబుతున్నది. ఈ నెల 14న ప్రేమికుల రోజు సందర్భంగా రెండో గ్లింప్స్‌ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. కె.సాయిసంతోష్, ఉషశ్రీ మురళి, సంతోష్ నందివాడ, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వేదరామన్ శంకరన్, సంగీతం: స్మరణ్‌సాయి.


## రాజమండ్రిలో క్లైమాక్స్ షూట్

మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ చిత్రాలతో టాలీవుడ్‌లోనూ హ్యాట్రిక్ విజయాలను అందుకున్న మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న మరో తెలుగు సినిమా 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయం అవుతున్నది. పవన్ సాదినేని దర్శకుడు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ తదిదశకు చేరుకున్న ఈ సినిమా ఈ వేసవిలోనే పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానున్నది. సోమవారం(నేడు) ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ రాజమండ్రిలో స్టార్టయింది. హీరోహీరోయిన్‌పై క్లైమాక్స్‌ని షూట్ చేస్తారు. అద్భుతమైన స్క్రిప్ట్‌తో పవన్ సాదినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని పంచే సినిమా అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. శ్రుతిహాసన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సుజిత్ సారంగ్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.

## అది అనుకోని అదృష్టం

అటు బాలీవుడ్‌కీ, ఇటు టాలీవుడ్‌కి సమ ప్రాధాన్యతనిస్తూ లౌక్యంతో ముందుకెళ్తున్నది కథానాయిక మృణాల్ ఠాకూర్. తెలుగులో 'సీతారామం'లో సీతగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మృణాల్, నాని 'హాయ్ నాన్న'తో తెలుగులో ద్వితీయ విఘ్నాన్ని సైతం అధిగమించింది. మూడో సినిమా 'ఫ్యామిలీ స్టార్' కాస్త డిజప్పాయింట్ చేసినా.. త్వరలో 'డెకాయిట్'తో మరోసారి తెలుగులో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నది మృణాల్ ఠాకూర్. రీసెంట్‌గా సౌత్‌లో తన సినీ ప్రయాణం గురించి మృణాల్ మాట్లాడుతూ 'అసలు దక్షిణాది సినిమాల్లో నటించడం అనేది నా ప్రణాళికలో లేదు. నేను సౌత్ సినిమాలు నటిస్తానని అస్సలు అనుకోలేదు కూడా. ఓ విధంగా అది నాకు అనుకోకుండా దొరికిన అదృష్టం. 'సీతారామం' తర్వాత నా విషయంలో బాలీవుడ్ దర్శక, నిర్మాతల దృక్కోణం కూడా మారింది. అందుకే తెలుగు సినిమాకు ఎప్పుడూ రుణపడి ఉంటా' అని తెలిపింది మృణాల్ ఠాకూర్. ఇంకా చెబుతూ 'వచ్చే ఏడాది 'డెకాయిట్'తో మరోసారి టాలీవుడ్ తెరపై కనిపించబోతున్నా. ఆడియన్స్‌కి స్వీట్ షాక్ ఇచ్చే సినిమా ఇది. ఓ కొత్త కథను తెరపై చూస్తారు. నా క్యారెక్టర్ మీ ఊహలకు మించి ఉంటుంది' అని పేర్కొన్నది మృణాల్ ఠాకూర్.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.